బొబ్బిలిలో ప్రభుత్వ జూనియర్ , డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకై ఉద్యమానికి సిద్ధం కావాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రవికుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలో గల బొబ్బిలి పట్టణంలో ప్రభుత్వం జూనియర్ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏండ్లుగా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టి సంబంధిత విద్యాశాఖ అధికారులకు, సంబంధిత ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించిన నేటి వరకు కార్యరూపం దాల్చడంలో విఫలం చెందారని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజీ లు మంజూరు కోసం నియోజవర్గ పరిధిలో గల విద్యార్థిని విద్యార్థులంతా అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవచ్చని అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బోను రవికుమార్ పిలుపునిచ్చారు.శనివారం పట్టణ పరిధిలో పలు కాలేజీల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. దూరపు ప్రాంతాల నుండి ఎంతోమంది పేద విద్యార్థులు విద్యను అభ్యసించడానికి బొబ్బిలి వస్తున్నారని, అలాంటి పేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూల్లో చదివించలేని పరిస్థితుల్లో, ఈ బొబ్బిలిలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కాలేజీలు లేని వలన ఎంతోమంది పేద విద్యార్థులు విద్యకు దూరమవు తున్నారని అన్నారు. విద్యార్థుల పక్షపాతి అని చెప్పుకున్న ఈ గవర్నమెంట్, మరి విద్యార్థులకు ఎందుకు న్యాయం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బొబ్బిల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మరియు డిగ్రీ కాలేజ్ నియమించాలని, లేనియెడల విద్యార్థులు ఐక్యంగా ఉద్యమానికి సిద్ధం కావాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు చందు, పోలిరాజు, ప్రశాంతు, జాషువా, నవీను, ప్రవీణు, శరత్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్వే 100 శాతం పక్కాగా జరగాలి

టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్

విశాలాంధ్ర-విజయనగరం : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను తెలుసుకునే క్రమంలో చేపట్టే సర్వే 100 శాతం పక్కాగా జరగాలని, సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు, మండల స్థాయి అధికారులకు మధ్య వివరాల సేకరణలో గ్యాప్ లేకుండా చూసుకోవాలని చెప్పారు. తొలి విడతలో సురక్ష శిబిరాలు నిర్వహించిన చోట్ల ఇంకా ఏమైనా సమస్యలుంటే సమీక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. నెల రోజుల పాటు జరిగే శిబిరాలకు సంబంధించి ముందస్తు సర్వే పక్కాగా నిర్వహించాలని, ప్రజా సమస్యలకు సంబంధించిన వివరాలను కచ్చితంగా సేకరించాలని సూచించారు. ఎప్పటికప్పుడు వివరాలను సేకరిస్తూ నివేదికలు తయారు చేయాలని, జనరేట్ అవుతున్న టోకెన్లకు అనుగుణంగా సర్వీస్ రిక్వెస్టులను పరిష్కరించాలని పేర్కొన్నారు. టోకెన్లకు, సర్వీస్ రిక్వెస్టులకు మధ్య గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. రోజువారీ నివేదికలను తయారు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను గుర్తించి నమోదు చేసుకోవాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంకా సర్వే ప్రారంభం కాని సచివాలయాలను గుర్తించి సంబంధిత అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. వాలంటీర్, డిజిటల్ అసిస్టెంట్ల యాప్లలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులను గుర్తించి తదనగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, డీఎల్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో ధృవపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-రాజాం : రాజాం పురపాలక సంఘం పరిధి లోని మొదటి సచివాలయము బుచ్చిం పేట సచివాలయములో జగనన్న సురక్ష కార్యక్రమము రాజాం శాసన సభ్యులు శ్రీ కంభాల జోగులు ప్రారంభించి, రిజిస్ట్రేషన్ డెక్స్, వెరిఫికేషన్ డెస్క్, ఇష్యు డెస్క్, జెకెసి డెస్క్ పరిశీలించిన అనంతరము దరఖాస్తు దారులకు ధ్రువపత్రాలు అందజేయుట జరిగినది. సదరు సచివాలయము పరిధిలో గత వారం రోజులు నుండి వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సర్వే చేయించగా ప్రభుత్వం సూచించిన మేరకు 11 రకాల ధ్రువ పత్రాలు నిమిత్తము 409 టోకెన్లు జారీ చేయడం జరిగినది. అందులో భాగంగా కుల ధృవీకరణ పత్రములు - 310, ఆధాయ ధృవీకరణ పత్రములు - 311, హౌస్ హెూల్డ్ స్ప్లిట్టింగ్ - 1 మరియు రైస్ కార్డు స్ప్లిట్టింగ్ - 2 కలిపి 624 ధ్రువ పత్రములను జారీ చేయడం జరిగినది.

ఫోర్టిఫైడ్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జిల్లాలో సరఫరా చేస్తున్న నాణ్యమైన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పిలుపునిచ్చారు. ఎస్.కోట మండలం ధర్మవరం గ్రామంలో ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమం జరుగుతున్న తీరును ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పేదలకు అందిస్తున్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం ఇస్తున్న ఈ బియ్యం క్రమం తప్పకుండా వాడి సద్వినియోగం చేసుకోవాలని కార్డుదారులకు సూచించారు.

జగనన్న సురక్షలో 346 సేవా వినతులు

విశాలాంధ్ర-తెర్లాం : గ్రామ సచివాలయం - నందు గౌరవ మండల అభివృద్ధి అధికారి ఆధ్వరంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఎంపీడీఓ మాట్లాడుతూ 346 సేవా వినతులు రావడం జరిగిందని అందులో 312 వినతులను సత్వరమే పరిశీలన చేసిన అనంతరం అర్జీదారులకు అందించడం జరిగినదని 36 సేవలు ఆధార్ అనుసంధానం కొఱకు రాగా వాటిని నవీనకరణం చేసి అనుమతులకొరకు ఉన్నత శాఖలకు పంపడం జరిగినదని వాటిని త్వరలోనే నిర్ణీత గడువులో అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా గౌరవ మండల అధ్యక్షులు, మండల ప్రత్యేకాధికారి, బొబ్బిలి డి.ఎల్.డి.ఓ., వైస్ ఎంపీపీ గారు, మార్కెట్ కమిటీ ఛైర్మన్, జడ్పీటీసీ ప్రతినిధి, సర్పంచ్ పాల్గొన్నారు.

అందరి సంక్షేమమే మా లక్ష్యం : ఎమ్మెల్యే బడుకొండ

విశాలాంధ్ర-పూసపాటిరేగ: అర్హులం దరికీ సంక్షేమ పథకాలు అందేలా చేయటానికి మన ముఖ్యమంత్రి చేపట్టిన బృహత్కర కార్యమే జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు అన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పూసపాటి మండలంలో కనిమెల్ల గ్రామాలలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేఅర్హులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశరు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు పెనుమత్స సురేష్ బాబు, పూసపాటిరేగ మండల పరిషత్ అధ్యక్షులు మహంతి కళ్యాణి, జడ్పీటీసీ మహంతి సీతాలక్ష్మి, వైస్ ఎంపిపిలు రమేష్, చంటిరాజు, మండల పార్టీ అధ్యక్షులు పతి వాడ అప్పలనాయుడు అంబళ్ళ సుధారాణి , జడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, మండల పార్టీ ప్రెసిడెంట్ చనమల్ల రమణ వైస్ ఎంపిపి శ్రీ వైకుంఠం , రాష్ట్ర డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన లారీ - భీమసింగి జంక్షన్‌లో విధ్వంసం

విశాలాంధ్ర-జామి: వేగంగా నడుపు తున్న లారీని అదుపు చేయలేక ఓ డ్రైవర్ భీమ సింగి జంక్షన్‌లో విధ్వంసం సృష్టించాడు. శనివారం మధ్యాహ్నం కొత్తవలస నుంచి అతివేగంగా వస్తున్న లారీ (ఏపి 37 టిజె1088)ని భీమసింగి జంక్షన్‌లో ఉన్న మలుపులో డ్రైవర్ అదుపు చేయలేకపోయాడు. దీంతో జంక్షన్‌లో స్వీట్సు దుఖాణాన్ని, బజ్జీల దుఖాణాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈప్రమాదంలో స్వీటుదుఖాణంలో ఉన్నప ఓ మహిళపై వేడి నూనె పడడంతో ముఖం, వంటిపై పలు చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. అయితే ప్రమాదానికి కారణమైన లారీని ఆపకుండా వెళ్ళిపోవడంతో స్థానికులు వెంటనే తేరుకుని లారీని వెంబడించి కుమరాం జంక్షన్‌లో పట్టుకున్నారు. డ్రైవర్‌కు దేహశుద్ది చేసి జామి పోలీసులకు సమాచారం అందించారు. జామి పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలన చేసారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని లారీని జామి స్టేషన్‌కు తరలించారు.

మండలంలో జగన్నన్న సురక్ష ప్రారంభం

విశాలాంధ్ర-భోగాపురం : అర్హులైఉండి పథకాలు అందని వారిని గుర్తించి వారం దరికీ సంక్షేమ పథకాలు అందిం చేందుకు సురక్ష కార్యక్రమం ముఖ్య మంత్రి జగన్ ప్రారంభించారని నెల్లిమర్ల ఎమ్మెల్యే బద్దుకొండ అప్పలనాయుడు పేర్కొన్నారు. మండలంలో నందిగాం, రామచంద్రపేట, ముక్కాం గ్రామలలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పలనాయుడు మాట్లాడుతూ "జగనన్న సురక్ష" కార్యక్రమం అత్యంత శ్రద్ధతో చేపడుతు న్నామన్నారు. అనంతరం వలంటీర్లు, గృహసారథులు, గ్రామ, వార్డు సచి వాలయ సిబ్బంది,నమోదు చేసుకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ సేవలు

-ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి
- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గరివిడి: మండలంలో కాపుశంభం గ్రామం కొండ శంభం సచివాలయం పరిధి చుక్కవలస గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ జిల్లా పరిషత్ చైర్మన్, విజయనగరం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత వారం రోజులుగా ప్రతి గ్రామంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు గ్రామాల్లో ప్రతి ఇంటికి పెళ్లి జగనన్న సురక్ష క్యాంప్ లో భాగంగా 11 అంశాలతో కూడిన ప్రభుత్వ సేవలను ప్రజలకు ఉచితంగా అందిస్తుందన్న విషయాన్ని వారికి తెలిపే వారికి కావాల్సిన పత్రాలను రిజిస్ట్రేషన్ చేయించి నేడు వారు అభ్యర్థించిన ప్రభుత్వ సేవలు యొక్క పత్రాలను అభ్యర్థులకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ ప్రభుత్వ ఉచిత సేవలను ప్రతి గ్రామం లోనూ ప్రజలు అందరూ సద్వి నియోగం చేసుకోవాలని ప్రజలు కు సూచించారు. అనంతరం ఈ కార్యక్రమం పై పలువురు మండల నాయకులు ఆ కార్యక్రమం గురించి గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో పలాస నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కే వి సూర్యనారాయణ రాజు(పులి రాజు) , జడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, ఆమె భర్త మాజీ ఏఎంసీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, తహసీల్దార్ తాడ్డి గోవిందు, ఎంపీడీవో గొర్లె భాస్కరరావు, మండల జెసిఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్, మండలంలో గల ప్రజా ప్రతినిధులు, వివిధ హెూదాల్లో ఉన్న మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ సీతం కళాశాల మరియు సత్య డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ బి సి రాయ్ జన్మదిన సందర్భంగా ప్రతి ఏడాది భారతదేశంలో ఈరోజు జాతీయ వైద్యుల దినోత్సవం గా జరుపబడు చుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జె.సి. నాయుడు, డాక్టర్ శ్రీకాంత్ జాడ, డాక్టర్ పి. ఎస్.వి రామారావు,డాక్టర్ పి. దివ్య దీప్తి, డాక్టర్ ఎమ్.శ్రీనివాసరావు, డాక్టర్ కుమారి బల్ల భాగ్యశ్రీ ముఖ్య అతిథులు గా విచ్చేసారు. సీతం కళాశాల యాజమాన్యం వైద్యులందరినీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ జె.సి. నాయుడు మాట్లాడుతూ విద్యార్థులంతా వ్యాయామం చేయాలని, నడక ఆరోగ్యానికి మంచిదని, ఒత్తిడి లేకుండా విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. అలాగే వైద్యుని పై నమ్మకం ఉంటేనే వ్యాధులు వేగంగా నయమవుతాయని, అందువల్ల రోగికి వైద్యుని పై నమ్మకం ఉండాలని సూచించారు. డాక్టర్ పి. ఎస్. వి.రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బేసిక్ లైఫ్ సపోర్ట్ కోర్స్ నేర్చుకోవాలని, సి.పి.ఆర్ చేయడం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, హార్ట్ ఎటాక్ వచ్చేటప్పుడు మొదటి నాలుగు నిమిషాలు చాలా ముఖ్యమైనదని, ఆ సమయంలో సి.పి ఆర్ చేస్తే బ్రతికే ఛాన్స్ ఉందని తెలియజేశారు. డాక్టర్ శ్రీకాంత్ జాడ మాట్లాడుతూ రాబోయే 20 సంవత్సరాల్లో భారత దేశంలో అధిక బరువు మరియు చక్కెర వ్యాధిగ్రస్తులు పెరుగుతారని, దానికి కారణం వ్యాయామం లేకపోవడమేనని అందువల్ల విద్యార్థులు ఇప్పటి నుంచే చదువుపై దృష్టి పెడుతూ, ఆటలు ఆడాలని, వ్యాయామం చేయాలని , ఒత్తిడి తగ్గించుకోవాలని కోరారు. డాక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నచిన్న వ్యాధులకు ఫిజీషియన్ సలహోలు తీసుకోవాలని. అన్నింటికీ స్పెషలిస్ట్ ట్రీట్మెంట్ అవసరం లేదని తెలియజేశారు. డాక్టర్ పి.దివ్య దీప్తి మాట్లాడుతూ నోట్లో వచ్చే చిన్న చిన్న కురుపులు మొదలైన వాటికి అజాగ్రత్త చూపకూడదని, భవిష్యత్తులో క్యాన్సర్ గా దారి తీసే ప్రమాదం ఉందని, అందువల్ల మొదట్లోనే డాక్టర్ సలహాలు తీసుకోవాలని కోరారు. డాక్టర్ బల్ల.భాగ్యశ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా శారీరిక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం మూడు బాగుండేటట్లు చూసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలని కోరారు.సత్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణరావు మాట్లాడుతూ భగవంతుడు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,వైద్యులు వీరికి ఎంతగా రుణపడిన తక్కువే అవుతుందని అన్నారు. డాక్టర్ బి సి రాయ్ నుంచి మనమందరము ఎంతో స్ఫూర్తి పొందాలని మంచి వైద్యులుగా, వ్యక్తిగా, ముఖ్యమంత్రిగా సేవలు చేస్తూ భారతరత్న ఏవిధంగా పొందారో ఆయన వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి మాట్లాడుతూ కనిపించని ఆ దేవుడు మనకు జన్మనిస్తే కనిపించే ఈ వైద్యులు మనకు పునర్జన్మ ని ఇస్తారు అందుకే వైద్యో నారాయణో హరి అని వైద్యుల్ని అంటారు అని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్. గురుప్రసాద్ మాట్లాడుతూ వైద్యులు మన సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని కొంతమంది మాత్రమే ధనం సంపాదిస్తున్నారని సుమారు 85% వైద్యులు ఎంతో కష్టపడుతూ సమాజానికి సేవ చేస్తున్నారని ఇది మనం అందరం గుర్తించవలసిన విషయం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ సెక్రటరీ సుభద్ర,సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కెప్టెన్ ఎమ్.సత్యవేణి, విభాగతిపతులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కళా వెంకట రావు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : మాజీ మంత్రి కళా వెంకట రావు జన్మదిన వేడుకలను విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో శనివారం చీపురుపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేకు కోసి, పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ కళా వెంకట రావు గారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని, భవిష్యత్తులోనూ మరింత ప్రజాసేవ చేసే శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. కళా వెంకట రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, పైల బలరాం,వెన్నె సన్యాసి నాయుడు,దన్నాన రామ చంద్రుడు, ముల్లు రమణ, శనపతి శ్రీను, గవిడి నాగరాజు,వెంపడాపు రమణ మూర్తి,అరతి సాహు, మీసాల శ్రీధర్ నాయుడు, మండల అప్పలనాయుడు,నవీన్,రౌతు నారాయణ రావు,గడే సన్యాసప్పాలనాయుడు, గంట్యాడ సత్యనారాయణ, కెల్ల రామారావు, బూర్లె శ్రీను,పైల త్రినాథ్, లెంక చిన్నా రావు,లెంక లక్ష్మణ్ రావు,చల్ల శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఆర్ ఎం పి వైద్యులు, వైద్య సిబ్బంది

విశాలాంధ్ర-సీతానగరం: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం సీతానగరం, పెదంకలం వైద్యులు శిరీష,ఉషారాణి, రాధాకాంత్ లను ఆయా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మండల ఆర్ ఎం పి అసోసియేషన్ నుండి పెంట సత్యం నాయుడు, అంబటి కన్నంనాయుడులు బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. వారికి వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మీనారాయణపురం ఓటర్ల జాబితాలో అక్రమాలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-పార్వతీపురం : మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామంలో బూతు నెంబర్ ఆరులోని ఒకే ఇంటి నెంబర్-00 లో 30ఓట్లు ఉండటాన్ని టీడీపీ నాయకులు గుర్తించారు.గురువారం టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు, టీడీపి నాయకులు గొట్టాపు వెంకట నాయుడులు తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లి 30ఓట్ల కాఫీని అందజేసారు. దీనిపై విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి అక్రమాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు

అర్హత ప్రామాణికంగా పథకాలు : డిప్యూటీ సిఎం రాజన్న దొర

విశాలాంధ్ర-పాచిపెంట : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత ప్రభుత్వ అధికారుల పైన ఉందని మంచి మన సుతో ప్రజలకు సేవలు అందిం చాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పి రాజన్న దొర సచివాలయం ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, వైద్య సిబ్బంది, మండల సిబ్బందికి ఆదేశించారు. శనివారం పాచిపెంట మండలం విశ్వనాథపురం, గురువు నాయుడుపేట పంచాయతీ గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. విశ్వనాథపురం గ్రామం లో జరిగిన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి హాజరయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరి యెడల వారిని కూడా జగనన్న సురక్ష కార్యక్రమంలో గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.అర్హత ఉండి కూడా వైయస్సార్ చేయూత, అమ్మవడి, రైతు భరోసా, పింఛనులుకోసం లబ్ధిదారులు జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో ముఖ్యమంత్రితో సమస్యలు వివరించవచ్చని తెలిపారు. ఇటీవల కాలంలో తాను పాల్గొనే సమావేశాల్లో సాలూరు కానీ పాచిపెంట కానీ మెంటాడ మండలాల్లో ప్రజలు మాకు మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని కోరుతున్నారని ఈ సందర్భంగా ఆయన సభ ముఖంగా వెల్లడించారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా ప్రజలు చాలా ఇబ్బందులు పడే వారిని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల సిబ్బంది హాజరయ్యారు.

జగనన్న సురక్ష పథకం ద్వారా మరిన్ని సేవలు

కలెక్టర్ నిషాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు అన్నింటినీ అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో జగనన్న సురక్ష పథకం శనివారం ప్రారంభించారు. పార్వతీపురం పట్టణం వివేకానంద కాలనీలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం అమలు, ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ప్రజలకు టోకెన్లు జారీ, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అందుతున్న సేవలు గూర్చి జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా సేవలను ప్రతి ఒక్కరికి అందించాలని, ప్రతి ఇంటికి వెళ్లి వారి అవసరాలను తెలుసు కోవాలన్నారు. ఏ ఇంటిని కూడా విడిచి పెట్టకుండా, ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబం సర్వే చేయాలన్నారు. అవసరమైన ధ్రువపత్రాలు లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఎవరికైనా పథకాలు అందకపోతే వారికి ధ్రువపత్రాలను జారీ చేసి, పథకాలను అందించాలని తెలిపారు. జగనన్న సురక్ష పథకం ద్వారా మంజూరు చేసిన ధ్రువ పత్రాలను కలెక్టర్ లబ్ధిదారులకు అంద జేశారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగకుండా వారికి కావలసిన ధ్రువపత్రాలను ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ జె.రామ అప్పలనాయుడు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జీవన్న



విశాలాంధ్ర-బెలగాం : 2014 జూన్ 2వ తేదీ నాటికి 5 సం.లు సర్వీసు పూర్తి చేసిన కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ నిర్ణయించడం వలన అతి కొద్ది మంది మాత్రమే రెగ్యులరైజ్ అవుతారని, కావున 2022 డిసెంబర్ 31 నాటికి పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్స్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, 26 సంస్థల్లో మూడు లక్షలకు పైగా ఉద్యోగులు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నారని, వీరే కాక పై శాఖలు, సంస్థలలో 3 దశాబ్దాల నుండి ఎన్ఎంఆర్, డ్కెలీవేస్, కంటింజెంట్, టైంస్కేల్ ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరంతా ఏనాటికైనా తాము రెగ్యులర్ అవుతామన్న ఆశతో అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను మరచి,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కొత్తగా వచ్చారని, ఏడాదే అయ్యిందంటూ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు సరైనవి కాదన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉమ్మడి రాష్ట్రం కాలం నుండి విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని, వీరు జాయిన్ అయ్యి ఏడాది అయ్యిందన్న మంత్రి వర్యులు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడటం మంచిదన్నారు. తెలంగాణాలో ఎవ్వరూ రెగ్యులర్ కాలేదంటున్న మంత్రి వ్యాఖ్యలు వాస్తవం కాదని, డిశంబర్ 31, 2022 నాటికి పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగికి 3 లేదా 5 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన వెంటనే రెగ్యులర్ చేసేలా నిర్దిష్ట ఉత్తర్వులివ్వాలని, 1993కు ముందు నుండి పని చేస్తున్న డ్కెలీవేజ్, టైంస్కేల్, కంటింజెంట్ తదితర క్యాడర్ల ఉద్యోగులను రెగ్యులర్‌చేయాలని డిమాండ్ చేశారు. పార్ట్ టైం, గెస్ట్ వ్యవస్థను ఫుల్‌టైంగా మార్చాలని, సమాన పనికి సమాన వేతనం, అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ లాంటి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపినాయుడు

విశాలాంధ్ర-బెలగాం : ప్రస్తుతం నడుస్తున్నటువంటి కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలు చదువుటకు వీలుకాని విధంగా అధిక బారాలు మోపి విద్యతో వ్యాపారం చేస్తున్నారని ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరంగి గోపి నాయుడు అన్నారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజుల రెగ్యులేటరీ కమిటీని అమలుచేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ విద్యా సంస్థలపై తగు చర్యలు తీసుకోవలసిందిగా ఎఐవైఎఫ్ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీ చాలా అధికంగా ఉందని, అంతేకాకుండా ప్రత్యేక పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అదనంగా మరికొంత ఫీజుల వసూలు చేస్తున్నారని, పుస్తకాలు, యూనిఫారం, బూట్లు కూడా పాఠశాలలోనే కొనాలనే నిబంధనతో వేలకు వేలు దోచుకొంటున్నారని ఆరోపించారు.

జగనన్న సురక్ష పథకం ప్రారంభం

మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర కొమరాడ : శనివారం నుండి జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు అన్నింటినీ అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులను మాట్లాడుతూ జిల్లాలో జగనన్న సురక్ష పథకం శనివారం ప్రారంభించారు. కొమరాడ మండల కేంద్రం, మండలం సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం అమలు, ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ప్రజలకు టోకెన్లు జారీ, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అందుతున్న సేవలు గూర్చి జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా సేవలను ప్రతి ఒక్కరికి అందించాలని, ప్రతి ఇంటికి వెళ్లి వారి అవసరాలను తెలుసుకోవాలన్నారు. ఏ ఇంటిని కూడా విడిచి పెట్టకుండా, ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబం సర్వే చేయాలన్నారు. అవసరమైన ధ్రువపత్రాలు లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఎవరికైనా పథకాలు అందకపోతే వారికి ధ్రువపత్రాలను జారీ చేసి, పథకాలను అందించాలని తెలిపారు. జగనన్న సురక్ష పథకం ద్వారా మంజూరు చేసిన ధ్రువపత్రాలను జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఎం మల్లికార్జునరావు మండల విస్తరణ అధికారి ఎం రాధాకృష్ణ కొమరాడ సర్పంచ్ సిరికి గంగమ్మ ఎంపీటీసీ కొమరాడ పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు ఎం సురప్ప నాయుడు ఎంపీటీసీ సభ్యురాలు ఎం అశ్విని వైసిపి సీనియర్ నాయకులు ఎం సింహాచలం గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు

విశాలాంధ్ర-మక్కువ : మండలం వెంకట బైరపురం గ్రామంలో జూలై 1 జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవస రమైన సేవలు అన్నింటినీ అందించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జగనన్న సురక్ష పథకం శనివారం ప్రారంభిం చారు. పార్వతీ పురం పట్టణం కొమరాడ మండల కేంద్రం, మక్కువ మండలం వెంకట బైరిపురం సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం అమలు, ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ప్రజలకు టోకెన్లు జారీ, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అందుతున్న సేవలు గూర్చి జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా సేవలను ప్రతి ఒక్కరికి అందించాలని, ప్రతి ఇంటికి వెళ్లి వారి అవసరాలను తెలుసుకోవాలన్నారు. ఏ ఇంటిని కూడా విడిచి పెట్టకుండా, ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబం సర్వే చేయాలన్నారు. అవసరమైన ధ్రువపత్రాలు లేక ప్రభుత్వ పథకాలకు అర్హు లైన ఎవరికైనా పథకాలు అందకపోతే వారికి ధ్రువపత్రా లను జారీ చేసి, పథకాలను అందించాలని తెలిపారు. జగనన్న సురక్ష పథకం ద్వారా మంజూరు చేసిన ధ్రువపత్రాలను కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పలనాయుడు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-సీతంపేట : చిన్న బగ్గ పంచాయతీ పరిధిలోప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సచివాలయాల్లో తాసిల్దార్ నరసింహ మూర్తి ప్రారంభించారు. ఆయాచోట్ల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంపుల్లో పలువురు లబ్ధిదారులకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి అనుబంధంగా చేపట్టిన కార్యక్రమం 'జగనన్న సురక్ష' అన్నారు. దీని ద్వారా వంద శాతం లబ్ధిదా రులకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రత్యేక క్యాంపులకు సంబంధించి 11 రకాల ప్రధాన ధ్రువీకరణ పత్రాల జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలను వసూలు చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనిన్నారు.

'రోగుల శ్రేయస్సు కోసం వైద్యుల జీవితాలు అంకితం'

వైద్యుల దినోత్సవ కార్యక్రమంలో పుణ్యగిరి వాకర్స్ క్లబ్ సభ్యుడు, రిటైర్డ్ హెచ్.ఎం ఎన్.హరిహరనాథ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సమాజంలో వైద్యులకు కీలక పాత్ర ఉంది, వారు తమ జీవితాలను రోగుల శ్రేయస్సు కోసం అంకితం చేస్తారని రిటైర్డ్ హెచ్.ఎం ఎం.హరి హరనాథ్ కొనియాడారు. పుణ్యగిరి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'డాక్టర్స్ డే' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు ఆర్.త్రినాథరావు, చిన్న.పిల్లల వైద్యులు సోమశేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రిటైర్డ్ హెచ్.ఎం హరి హరనాథ్, వార్డెన్ ఎస్.సన్యాసప్పుడు, గణపతి మాస్టారు తదితరులు మాట్లాడుతూ మనుషులు వ్యాధిబారిన పడినప్పుడు వేగంగా కోలుకోవడంలో మరియు వారి జీవన నాణ్యతను మెరుగుపరచడంలో వైద్యుల కృషిచాలా ఉంటుందని గుర్తు చేశారు. రోగుల వైద్య పరిస్థితులకు చికిత్స చేయడానికి మరియు ఆయుర్దాయం పొడిగించడానికి వారి జ్ఞానాన్ని అంకితం చేస్తారు. సాధారణ ప్రజల కోసం వైద్య సేవలను కొనసాగించడంలో వైద్యులు సహకారం మరియు అవిశ్రాంత కృషి అనిర్వచనీయమని కొనియాడారు. తమ సేవలను గుర్తించి సన్మానించిన పుణ్యగిరి వాకర్స్ క్లబ్ సభ్యులకు డాక్టర్ ఆర్.త్రినాథరావు, డాక్టర్ సోమశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పుణ్యగిరి వాకర్స్ క్లబ్ మాజీ కార్యదర్శి రాయవరపు అప్పలనాయుడు, ట్రెజరర్ సీహెచ్. సుబ్బారావు, సభ్యులు గేదెల అప్పారావు, రాయవరపు శ్రీను, శంకరరావు, మూర్తి మాస్టారు, దేముడు, చలపతిరావు, క్రిష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీకమిషన్ మెంబరుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సీతానగరం: రాష్ట్ర ఎస్సీ కమీషన్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణి జన్మదిన సందర్భంగా శనివారం పలువురు నాయకులు, అధికారులు, వైఎస్సార్సీపీ నేతలు శుభాకాంక్షలు తెలియజేసారు. ఆమెఇంటివద్ద కేకునుకోసి, బొకెను అందజేసిన జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు, ఎల్ ఐ సి డవలప్మెంట్ నాగభూషణరావు, ఉపాధ్యాయుడు ఈదుబిల్లిశ్రీనివాసరావు, ఆర్ ఎం పి వైద్యుడు ఏకె నాయుడు, చోడవరపు మాధవ, లాయర్ రమణ, బూర్జ సర్పంచ్ గుజ్జల దాసు, ధనంజయ నాయుడు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. జయమణికీ మంచిరోజులు రావడం ఖాయమని తెలిపారు.

దేశవ్యాప్తంగా వాసవీ క్లబ్ సేవలు విస్తృతం

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కామరాజు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: దేశవ్యాప్తంగా జూలై నెలలో 'ఉదయాస్తమాన సేవలు' పేరిట సూర్యోదయం నుండి సూర్యుడు అస్తమించే వరకు సమాజానికి సేవలు అందించాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ నిర్ణయించినట్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కొల్లూరు కామరాజు తెలిపారు. స్థానిక పంచముఖాంజ నేయ స్వామి దేవాలయం వద్ద జరిగిన కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వాసవీమాత విగ్రహానికి జ్యోతి వెలిగించిన ఆయన మాట్లాడుతూ సమాజం కోసం వైశ్య జాతి పుట్టిందని, సంపాదించిన దానిలో కొంతధనాన్ని ప్రతిఒక్కరూ వెచ్చించాలని అన్నారు. ముందుగా పార్కు లు, దేవాలయాల వద్ద ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయడం, జైజవాన్, జై కిసాన్ నినాదంతో రైతులను, విశ్రాంత ఆర్మీ జవానులను సత్కరించడం, పేద మహిళలకు చీరలు, వృద్ధులకు పంచెలు పంపిణీ, పేదలకు నిత్యావసర వస్తువులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలకు వాసవీ క్లబ్ విజయనగరం ద్వారా ఈరోజు ఆరు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఛైర్మెన్ ఆలవెల్లి శేఖర్, జోనల్ చైర్మన్ ఏ.వి.కృష్ణారావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్, కార్యదర్శి సముద్రాల నాగరాజు, కోశాధికారి ఏ.వి.ఎస్.కుమార్, అడ్డా నర్సింగరావు, డిమ్స్ రాజు, గుంపెన నారాయణరావు,ఇందిరా, వనితా క్లబ్ జోనల్ ఛైర్మెన్ కుమారి, అధ్యక్షురాలు పేర్ల రమ్య, కార్యదర్శి వరలక్ష్మి, మాచర్ల గుప్త,నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యప్రదాతలు వైద్యులు - డాక్టర్ జెసి నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సమాజంలో వైద్యులు కీలకపాత్ర పోషిస్తారని, వైద్యులు ఆరోగ్య ప్రదాతలు అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు(ఎలక్ట్) డాక్టర్ జెసి నాయుడు పేర్కొన్నారు. జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, విజయనగరం జిల్లా శాఖ, సీతం ఇంజనీరింగ్ కాలేజీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కని,పెంచేది తల్లిదండ్రులయితే, కనిపించే దైవం వైద్యుడని, ఆరోగ్యరక్షణ, మానసిక స్థయిర్యం, చికిత్స అందించేది వైద్యులని అన్నారు. ఎపి గ్రంథాలయసంఘం అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని సీతం ఇంజనీరింగ్ కాలేజీ డైరక్టర్ డాక్టర్ ఎం శశిభూషణరావు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడ శ్రీకాంత్, డాక్టర్ పిఎస్వి రామారావు, డాక్టర్ భాగ్యశ్రీ,డాక్టర్ దివ్యదీప్తి, డాక్టర్ శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంఘం కార్యదర్శి సుభద్రాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామ్మూర్తి , కెప్టెన్ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు ఇంటింటికీ అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రభుత్వ సేవలను ప్రతి పౌరునికి ఇంటింటికి అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమా న్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే అలజంగి.జోగారావు అన్నారు. శనివారం పార్వతీపురం పట్టణంలోని వివేకానంద కాలనీ, మండలంలోని పెదబొండపల్లి సచివాలయం పరిధిలో నేడు జరిగిన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న 11 సేవలలో భాగంగా ఆర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు ధృవ పత్రాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం నెల రోజులు పాటు నిర్వహిస్తుండగా నేడు మొదటి రోజున రాష్ట్రంలో 6 వేల సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అదేవిధంగా మన పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో మూడు మండలాలు మరియు పురపాలక సంఘంలో కలిపి 9 గ్రామ, వార్డు సచివాలయాలలో నేడు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ క్యాంపు కార్యక్రమంలో ఆర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు క్యాస్ట్, ఇన్కమ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, రైస్ కార్డ్ వెరుచేయడం, యాడింగ్, ఆధార్ అప్డేషన్ సంబధిత దృవపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇవే కాకుండా ఇంకే సమస్యలు ఉన్నా సరే వాటిని కూడా జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ద్వారా పరిష్కారం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శోభ హైమవతి, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ మండల అధికారులు, సచివాలయం ఉద్యోగులు, కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

డా॥ కృష్ణకుమారికి వాకర్స్ క్లబ్ సత్కారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శనివారం డాక్టర్స్ డే సందర్భంగా ఇందిరా ప్రియదర్శిని వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ గంటి కోట శాంతి ఆధ్వ ర్యంలో ప్రముఖ వైద్యులు నిగర్వి నిరాడంబరత్వం కలిగినటువంటి గైనకాలజిస్ట్ నిమాని కృష్ణకుమారి ని క్లబ్ సభ్యులు సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గండికోట శాంతి మాట్లాడుతూ మానవునికి ఆ నారా యణుడు జన్మనిస్తే వైద్యుడు మానవునికి పునర్జన్మని ప్రసాదిస్తాడని వైద్యో నారాయణో హరి మన పెద్దలు చెప్తుండే వారని అందులో మన కృష్ణ కుమారి తన వైద్య పరిజ్ఞానంతో సంతానం లేని వారికి సంతానోత్పత్తికి కూడా ఆమె వైద్యం చేసి ఎంతోమంది మాతృమూర్తులను పునర్జన్మను ప్రసాదిస్తున్న మన కృష్ణకుమారి సేవలు ఎంతైనా అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో అద్దెపల్లి జ్యోతి, పద్మ ,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌సైట్లో ఎపిపిఎస్సి కంప్యూటర్ అసిస్టెంట్ జాబితా

విజయనగరం విజయనగరం : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2021 డిసెంబర్ 28న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టు భర్తీ ప్రక్రియ జరుగుతున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి ప్రొఫెషియన్సీ ఇన్ ఆఫీస్ ఆటోమేషన్ విత్ యూజ్ ఆఫ్ కంప్యూటర్ అసోసియేటెడ్ సాఫ్ట్‌వేర్ పరీక్షకు ఎంపికైన అభ్యర్ధుల జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు సంబంధించి 1: 2 నిష్పత్తిలో అభ్యర్ధులను ఎంపిక చేసి, విజయనగరం జిల్లా వెబ్‌సైట్‌లో జాబితాను పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ తేదీ, సమయం, ప్రదేశం తదితర వివరాలను తరువాత తెలియజేయడం జరుగుతుందని డిఆర్ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

తెలుగుదేశం టిక్కెట్ రేసులో ఉపాధ్యాయులు

బిడ్డిక తమ్మయ్య

ఆర్ఎస్ఎస్ విజయ్‌కుమార్

భూపతి దొర

విశాలాంధ్ర-కురుపాం: యావత్తు ప్రపంచాన్ని ఆదర్శంగా, చైతన్య వంతంగా తీర్చి దిద్దే ఉపాధ్యాయులు ఇప్పుడు రాజకీయ రంగంలోకి ప్రవేశించేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. 2024ఎన్నికల బరిలో 45శాతం యువతరానికి టిక్కెట్లు ఇవ్వాలని తెలుగు దేశం పార్టీ నిర్ణయం ప్రకటించిన వేళ. కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి గా బరిలో ఉండేందుకు అత్యధిక మంది ఉపాధ్యాయులు పోటీ పడుతూ శక్తి సామర్ధ్యాలను ఉపయోగిస్తూ పార్టీ పైరవీలు ముమ్మరం చేశారు. నాగూరు నియోజకవర్గంగా ఉన్న సమయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులైన శత్రుచర్ల. చంద్రశేఖర్ రాజు, నిమ్మక జయరాజు ,కోలక.లక్ష్మణ మూర్తి లు ఒక్కో దఫా ఎమ్మెల్యేలు గా బాధ్యతలు నిర్వహించారు. కురుపాం నియోజకవర్గంగా రూపాంతరం చెందిన తర్వాత రెండు దఫాలుగా ఉపాధ్యాయురాలైన పాముల. పుష్పశ్రీవాణీ ఎమ్మెల్యే గా ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పంచాయితీ స్థాయి రాజకీయాలు ఉపాధ్యాయులు నెరపటం వారే అత్యంత కీలకం కావడం వల్ల ఎమ్మెల్యే పదవి పై ఆశక్తి పెరిగిందని చెప్పక తప్పనిసరి.2024అసెంబ్లీ ఎన్నికల బరిలో తెలుగు దేశం పార్టీ తరపున పోటీ చేసేందుకు అత్యంత ఆశక్తి చూపుతున్నారు. అందులో ప్రస్తుతం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గా బాధ్యత లు నిర్వహిస్తున్న తోయక. జగదీశ్వరి దశాబ్దకాలం మండల స్థాయిలో రాజకీయ అనుభవం ఉంది. (ఓప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడి భార్య) ఆర్. ఎస్. ఎస్.విజయ్ కుమార్ (ఓ యువ ఉపాధ్యాయులు),భూపతి దొర(సీనియర్ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు)నందివాడ. క్రిష్ణబాబు (విశ్రాంత ఉపాధ్యాయులు) నిమ్మక జయరాజు మాజీ ఎమ్మెల్యే, (విశ్రాంత ఉపాధ్యాయులు) పువ్వుల. లావణ్య (ఉపాద్యాయుడి కూతురు) బిడ్డిక.పద్మావతి(ఉపాధ్యాయుడి భార్య,దశాబ్ద స్మరకాలంగా సర్పంచ్ ఎంపీటీసీ గా పనిచేశారు) వీరిలో జగదీశ్వరి ,క్రిష్ణబాబు మాజీమంత్రి శత్రుచర్ల విజయరామరాజు తో కలిసి పార్టీ కి పనిచేస్తుంటే ...దత్తి.లక్ష్మణరావు తో కలసి భూపతి దొర, విజయ్ కుమార్, పద్మావతి, లావణ్య విడిగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరితో పాటుగా కొమరాడ మండలం నుంచి బిడ్డిక. తమ్మయ్య దత్తివర్గంలో ఉన్నారు.. పువ్వుల. సత్యనారాయణ ,కోలక.లక్ష్మణమూర్తి నిశ్శబ్దంగా ప్రయత్నం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ,ప్రస్తుత బిజెపి గిరిజన మోర్చా నాయకులు నిమ్మక. జయరాజు తిరిగి స్వంత గూటికి చేరేందుకు చాపకింద నీరు లా పార్టీ అధినాయకత్వం తోనూ ,పూర్వ కేడర్ తోనూ పావులు కదుపుతున్నారు. నిమ్మక.జయరాజు ను తెలుగు దేశం లోనికి తీసుకుని వచ్చేందుకు చిరకాల ప్రత్యర్థి శత్రుచర్ల మోకాలడ్డుతున్నారనీ లేకుంటే ఈపాటికి జయరాజు రీ ఎంట్రీ ఖాయమయ్యేదన్న వదంతులు నియోజకవర్గంలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ అనూహ్యంగా ఉన్నతమైన ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవులు చేపట్టడం బలమైన నాయకత్వం సొంతం చేసుకోవడం తో వైసిపి తరపున మరోకరికి టిక్కెట్ ఇచ్చే అవకాశం లేనందున ఈ పోటీ మరింత ఉధృతం అయ్యింది.నియోజకవర్గంలో అత్యధిక కాలం ఉపాధ్యాయులే ఎమ్మెల్యే పదవి చేపట్టిన తీరు ఆశావహులు సంఖ్య పెరిగేందుకు దోహదపడుతుంది. తెలుగు దేశం పార్టీ అదిష్టానం పొలిటికల్ మాష్టర్

నిమ్మక జయరాజు

నందివాడ కృష్ణబాబు

పువ్వుల లావణ్య

తోయక జగదీశ్వరి

బిడ్డిక పద్మావతి

మాజీ మంత్రి శత్రుచర్ల కు అవకాశం ఇస్తుందో లేక ప్రభుత్వ మాష్టారు లకు బరిలో దింపనుందో...లేక వాలంటరి రిటైర్మెంట్ తీసుకున్న మాజీ ఎమ్మెల్యే నిమ్మక. జయరాజు ను మళ్లీ ఎన్నికల రంగంలో ఉంచేందుకు సిద్ధంగా ఉందో వేచి చూడాల్సిందే...

అదనంగా మరి కొందరు

తెలుగు దేశం పార్టి ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించేవారిలో అత్యధిక శాతం మంది ఉపాధ్యాయులు కాగా గిరిజన యువత నుంచి బిడ్డిక. తమ్మయ్య, మాజీ ఎంపీ వైరిచర్ల పదీప్ దేవ్ కొడుకు, అశోక్ గజపతిరాజు మేనల్లుడు వీరేష్ దేవ్, విశ్రాంత బ్యాంకు మేనేజర్ పువ్వుల. సత్యనారాయణ తదితరులు ఆశావహులు గా ఉన్నారు.

దేశ చరిత్రలోనే 'జగనన్న సురక్ష' ఒక అద్భుతం..

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : దేశ చరిత్రలోనే 'జగనన్న సురక్ష' ఒక అద్భుతంగా నిలిచిపోతుందని, ప్రభుత్వమే ప్రతి ఇంటికి వెళ్లి వాళ్ల సమస్యలను తెలుసుకుని అతి తక్కువ సమయంలో పరిష్కరించటం మాటల్లో వర్ణించలేనిదని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం, కొట్టాం, గోపాలపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' శిబిరాలకు ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రెండు సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ద్వారా వారం రోజుల క్రిందట గుర్తించిన సుమారు 600ల కుటుంబాల సమస్యలను ఈ క్యాంపులో పరిష్కరించడం ఇంతకన్నా అద్భుతం ఇంకొకటి ఉండదన్నారు. ఇటువంటి కార్యక్రమం తలపెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఈ నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్నారని స్పష్టం చేశారు. ఇక ప్రభుత్వంతో పని ఉంటే ఒక బర్త్, డెత్, ఆదాయం సర్టిఫికెట్లు, లేండ్ మ్యుటేషన్లతో పాటు రేషన్ కార్డులు విడగొట్టే వంటివి, దీర్ఘకాలికంగా లభించని బర్త్, డెత్ సర్టిఫికెట్లు, ఇక కుటుంబంలో వివాహమైన వ్యక్తి పేరును రేషన్ కార్డులో విభజించి కొత్త కార్డులు జారీ వంటివి జగనన్న సురక్ష శిబిరాలు ద్వారా పరిష్కరించటాన్ని మాటల్లో వర్ణించలేమన్నారు. రేషన్ కార్డు విభజన జరగాలంటే దరఖాస్తు చేసుకున్న180 రోజుల సమయం పట్టేది..అటువంటిది జగనన్న సురక్షలో దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లో పరిష్కరించడం భారతదేశ చరిత్రలోనే ఆంధ్ర రాష్ట్రం ఒక అద్భుత పరిపాలనకు ఉదాహరణగా నిలిచి పోతుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరగాల్సి వచ్చేదని, అటువంటి పరిస్థితులను మార్చేసి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పది కాలాల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాగే వెనుకబడిన విజయనగరం జిల్లాలోని ఎస్.కోట నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం నాయకులు, అధికారులు చుట్టూ తిరిగేవారని, ఈ ప్రభుత్వంలో ఆ సమస్య లేకుండా ప్రభు త్వమే ప్రజల దగ్గరకు వెళ్లి వారి దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి పరిష్కరిస్తోంది. ఇక ఇప్పటికే ఇచ్చిన హామీల్లో 95 శాతంకి పైగా ప్రభుత్వం పరిష్కరించిందని, మిగిలిన ఒకటి అరా దీర్ఘకాలిక సమస్య లను కూడా జగనన్నకు చెబుదాం (జేకేసీ) డెస్క్ ద్వారా ఈ జగనన్న సురక్ష శిబిరాలను సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసి పూర్తిగా ప్రభుత్వం పరిష్కరించడం ఎంతైనా అద్భుతంగా ఉందని, ఇటువంటి అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి జగనన్నకు ఈ నియోజకవర్గ ప్రజలు ఋణపడి ఉంటారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు వివరించారు. ఈ శిబిరంలో నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, ఎంపీడీఓ శేషుబాబు, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైఎస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, కొట్టం సర్పంచ్ సన్యాసమ్మ, రేవళ్లపాలెం రామకృష్ణ, ఎంపీటీసీ చప్పా లత, సీతారాంపురం సర్పంచ్ చిన్నం నాయుడు, ఎంపీటీసీ సన్యాసప్పడు, సచివాలయ కన్వీనర్ సేనాపతి చంద్రరావు, భాస్కరావు, రమణ అప్పలరాజు, మండల జే.సిఎస్ ఇంచార్జ్ సతీష్ , తలారి సర్పంచ్ అనంత్, చామలపల్లి సర్పంచ్ సూర్యారావు, సచివాలయ సిబ్బంది, గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి ఆరునెలల జైలు, రూ.10వేల జరీమానా

విశాలాంధ్ర- శృంగవరపు కోట : చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి ఆరు నెలల కఠిన కారాగార శిక్ష మరియు పదివేల రూపా యల జరిమానా, ఒకవేళ పదివేల రూపాయలు జరిమానా చెల్లించని యెడల ఒక సంవత్సర కాలం కఠిన కారాగార శిక్ష విధిస్తూ స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కుమారి సబ్బవరపు వాణి తీర్పును వెలువరించారు. కేసు వివరాల్లోకి వెళితే.. శృంగవరపుకోటకు చెందిన చించిలాం సుధాకర పట్నాయక్ తన వ్యాపార నిమిత్తము శృంగవరపుకోటకు చెందిన గడబ వెంకట మల్లేశ్వర ప్రసాద్ వద్ద 2016 ఫిబ్రవరి 10వ తారీఖున 5 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని తిరిగి చెల్లింపు నిమిత్తము 2017 సెప్టెంబరు 30వ తేదీన నాలుగు లక్షల రూపాయలకు చెక్కును ఇవ్వగా దానిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గౌరీపురం బ్రాంచ్లో ఫిర్యాదుదారుడు సమర్పించగా ముద్దాయి ఖాతాలో తగు నిల్వ లేనందున చెక్కు చెల్లుబాటు కాలేదు. వెంటనే ఫిర్యాదుదారుడు అయిన గడబ వెంకట మల్లేశ్వర ప్రసాద్ ముద్దాయి చించిలాం సుధాకర్ పట్నాయక్ పై శృంగవరపుకోట కోర్టులో చెక్ బౌన్స్ కేసును వేయడం జరిగింది. ఇరుపక్షాల వాదోపవాదనలను విన్న పిదప న్యాయమూర్తి ఎస్.వాణి ముద్దాయికి 6 నెలలు కారాగార శిక్ష మరియు పదివేల రూపాయలు జరిమానా, ఒకవేళ పదివేల రూపాయలు జరిమానా చెల్లించని పక్షంలో ఒక సంవత్సరం పాటు కఠిన కారాగార శిక్షను విధిస్తూ తీర్పును ఇచ్చారు. అంతేకాకుండా ముద్దాయి ఫిర్యాదుదారుడికి 4 లక్షల రూపాయలు నష్టపరిహారము చెల్లించాలని కూడా తీర్పులో పేర్కొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు థింసా నృత్య ప్రదర్శనకు జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసులు, క్రీడా మంత్రిత్వ శాఖ పరిధిలోని 'నెహ్రూ యువ కేంద్ర' ఆధ్వర్యంలో విజయనగరం మహారాజ ఎడ్యుకేషన్ కళాశాల వేదికగా, "2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ 'అనే అంశాన్ని తీసుకొని శని వారం నిర్వహించిన సాంప్రదాయ నృత్య ప్రదర్శనలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్.కోట విద్యార్థులు థింసా నృత్య ప్రదర్శన (గ్రూప్ డాన్స్) లో పాల్గొని ద్వితీయ బహుమతి గెలుపొందారు. రూ.2500 క్యాష్ ప్రైస్ గా గెలుచుకోవడం అభినందనీయం అని కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్ కేశవరావు అన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు బి.సంధ్యారాణి, షేక్ వలీఖాన్ లు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్ ఎస్ ఎస్ వాలంటరీలు ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు. వీరంతా జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు నుంచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం .రమేష్ కుమార్, ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ డా. సివిఎస్.రవీంద్రనాథ్,అధ్యాపకులు పాల్గొని, ప్రిన్సిపాల్ అధ్యాపకులు ఎన్ఎస్సెస్ పీఓలు, వాలంటర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉన్నత చదువుకు వాసవీ క్లబ్ అండ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సాలూరు నివాసి కీ.శే. సముద్రాల శ్రీనివాసరావు కుమార్తె సముద్రాల మధులత కు ఇంటర్ మీడియట్ చదివేందుకు రూ30,000/- లు అందజేయడం జరిగింది. మధులత ఇటీవల 10వ తరగతి పరీక్షల్లో 541 మార్కులు సాధించింది. ఉన్నత చదువులు చదివేందుకు ఆర్థికంగా వెనుక బడి ఉన్న కారణంగా వాసవీ క్లబ్ ద్వారా మధులతకు ఈ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కొల్లూరు కామరాజు, రీజినల్ చైర్మన్ ఆలవెల్లి శేఖర్, డిమ్స్ రాజు, సముద్రాల నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు((బాలు) ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.బి.వెంకట్ ను క్లబ్ సభ్యులు రవితేజ, సాయి, కళ్యాణ్ సత్కరించారు.

అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ తృతీయ వార్షికోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-బెలగాం: 108, 104, 102 సేవలు ప్రారంభించి 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ మూడవ వార్షికోత్సవ సంబరాలను స్థానిక ఎపి ఎన్జీఓ హోం నందు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న 104 నోడల్ అధికారి డా. మంతిని వినోద్ కుమార్ మాట్లాడుతూ అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ద్వారా అందిస్తున్న 108, 104,102 సేవలు ప్రజలకు మంచి సేవలు అందిస్తూ మంచి గుర్తింపును సాధించాయన్నారు. 108 జిల్లా మేనేజర్ మన్మథనాయుడు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో గల సిబ్బంది అంకిత భావంతో పని చెయ్యడం వలన ప్రజలకు సేవలు అందించడంలో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. 104 జిల్లా మేనేజర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 104 ఎఫ్.పి.సి ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఎక్కువ మంది ప్రజలకు సేవలు అందిస్తూ, ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్లీట్ మేనేజర్ భాస్కరరావు, 108,104 ఆపరేషన్స్ ఎక్జిక్యూటివ్ లు విజయ్ కుమార్, గిరిబాబు, రాజశేఖర్, ప్రశాంత్, 108,104,102 లో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

వినూత్నంగా డాక్టర్ వరలక్ష్మి స్కూల్లో డాక్టర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా స్థానిక భావానీనగర్ గ్రామంలో గల డాక్టర్ వరలక్ష్మీ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు శృంవరపుకోట ఏరియా ఆసుత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అడసుమిల్లి నీలను కలిసి పుష్పగుచ్చం, శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీల విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమం డాక్టర్ వరలక్ష్మీ స్కూల్ ప్రిన్సిపల్ కండిపల్లి రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా జరిగింది.

రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబే...

టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కరణం శివ రామకృష్ణ

విశాలాంధ్ర-బొండపల్లి: రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కరణం శివ రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని కనిమెరక.దేవుపల్లి, చినతమరాపల్లి (కొత్తూరు), రయింద్రం గ్రామాలలో ఉపాధి హామీ వేతన దారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కరణం శివ రామకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అప్పులో ఊభిలో కూరుకు పొయిందని,దీని నుండి బయట పడాలంటే రానున్న ఎన్నికలలో చంద్ర బాబు ను ముఖ్యమంత్రి చేయడమే ఏకైక మార్గం అన్నారు. పథకాల పేరుతో ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్నది గోరంత తిరిగి తీసుకొన్నది కొండంత అని శివ రామకృష్ణ విమర్శించారు. టిడిపి మినీ ఎన్నికల ప్రణాళిక లో ప్రకటించిన విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి ఏడాది మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, నిరుద్యోగ భృతి క్రింద నెలకు మూడు వేలు రూపాయలు , ఒక కుటుంబలో ఎంతమంది విద్యార్ధులు చదువుకున్న వారందరికి తల్లికి వందనం పథకం, అన్నదాత పథకం క్రింద ప్రతి రైతుకు ఏడాదికి ఇరవై వేలు రూపాయలు సాయం, పద్దెనిమిది నిండిన మహిళకు ఆడబిడ్డ నిది క్రింద నెలకు పదిహేను వందల రూపాయలు జమ వంటి పథకాల వివరాలను శివ రామకృష్ణ తెలియాచేసారు. ప్రజలు వివేకం తో ఆలోచించి, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్ని కలలో చంద్ర బాబు నాయుడును ముఖ్య మంత్రి చేయా లని ఆయన కోరారు. ఉపాధి హామీ వేతన దారుల సమస్యలు, పని ప్రదేశంలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీసారు. కాగా తొలిత శివ రామకృష్ణ ఆయా గ్రామాల వేతన దారులకు మజ్జిగ ప్యాకెట్లు, శీతల పానీయాలాను పంపిణీ చేసారు. ఈయన వెంట ఓంపల్లి మాజీ సర్పంచ్, ఇల్లాపు కృష్ణ, కనిమెరక ఎంపిటిసి సభ్యురాలు గొర్లె సత్యవతి, బొండపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పైల శ్రీనువాస రావు, సీనియర్ టిడిపి నాయకులు తాళ్ళపూడి అప్పలనాయుడు, లెంక చిన్నం నాయుడు,లెంక సత్యన్నారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, ధృవపత్రాలు అందించడమే జగనన్న సురక్ష ఉద్దేశ్యం

విశాలాంధ్ర-మెరకముడదాం: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ధ్రువపత్రాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం నాడు బైరిపురం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమమును చైర్మన్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూటికి నూరు శాతం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు ధ్రువపత్రాలు అందే విధంగా కృషి చేసినందుకు సిబ్బందిని వలంటీరును ముందుగా అభినందించారు. దేశములో ఏ ఒక్క ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు జగనన్న సురక్ష పథకం వలన అర్హులైన ప్రతి ఒక్కరికి 11 రకాల ధ్రువపత్రాలు లబ్ధిదారులకు నేరుగా అధికారులు అందించడం జరుగుతుందన్నారు ఇటువంటి బృహత్తర కార్యక్రమం ఇంతవరకు ప్రవేశపెట్టలేదని అన్నారు ప్రజలకు ఉచితంగా సేవలు అందిస్తూ అర్హులకు ధ్రవపత్రాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ లంచాలకు తావు లేకుండా కుల మతాలు చూడకుండా అరుహులైన ప్రతి ఒక్కరికి నేరుగా సంక్షేమ పథకాలు అందించే ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని ఆయన కొనియాడారు జగనన్న స్వరాక్ష కార్యక్రమమును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం అన్ని సచివాలయంలో పరిధిలో నిర్వహించడం జరుగుతుందన్నారు బైరిపురం సచివాలయం పరిధిలో 565 పత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు విద్యార్థులు చదువులు కోసం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాల నిర్మిస్తూ అమ్మ ఒడి జగనన్న విద్యా కానుక విద్య దీవెన విద్యా వసతి మొదలగు సంక్షేమ పథకాలు పెట్టడం జరుగుతుందన్నారు డిపిఓ రత్నం తాసిల్దార్ పి.విజయ కుమారి వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ పి కృష్ణమూర్తి మండల వైసీపీ నాయకులైన ఎస్ వెంకటరమణ రాజు కే వెంకట్రావు టి వేణుగోపాలరావు ఎంపీటీసీలు సిబ్బంది మండల అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశం

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రభుత్వ పథకాలు అర్హులం దరికీ అందించాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశ్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు అన్నారు. ఎస్.కోట మండలంలోని కొట్టాం, గోపాలపల్లి సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష క్యాంపులను ఎమ్మెల్సీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రేషన్ కార్డులు, పెన్షన్లు గతంలో అర్హులకు అందని ద్రాక్షలా ఉండేవని, అలాంటిది జగనన్న ప్రభుత్వం ఎలాంటి వివక్ష లేకుండా పౌర సేవలు, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష అమలుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తూ, వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచి చేయడమే లక్ష్యంగా జగనన్న సురక్ష ఉద్దేశ్యమని, అర్హత ఉండి కూడా.. చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్లకు లబ్ధి చేకూర్చడమే ముఖ్యమంత్రి అభిమతమని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి, నోరు తెరిచి అడగలేని, పొరపాటున ఎక్కడైనా, ఎవరైనా పథకాలు పొందకుండా మిగిలిపోయి ఉంటే ఆ అర్హులకు కూడా మంచి చేసే కార్యక్రమమే జగనన్న సురక్ష కార్యక్రమం అని వివరించారు. తదుపరి, వివిధ రకాల ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అక్కడికక్కడే ధృవపత్రాలను అందజేసారు. వారికి ప్రభుత్వం తరపున అందుతున్న సేవలపట్ల వారి సంతృప్తి స్థాయిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం ఎం.పి.టి.సి సన్యాసప్పడు, సర్పంచ్ చిన్నంనాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, స్థానిక వార్డు మెంబర్ గణేష్, నాయకులు కిషోర్ రాజు, తహసీల్దార్ శ్రీనివాసరావు, పలువురు మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం

ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు వ్యాఖ్యానించారు. ఎస్.కోట మండలం కొట్టాం, గోపాలపల్లి సచివాలయాల పరిధిలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాలను వారు సందర్శించారు. ఈ సందర్శనలో, వివిధ రకాల ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలను పరిష్కరించిన ధృవపత్రాలను వారు అందజేసారు. అలాగే వారు ప్రభుత్వం తరపున అందుతున్న సేవలపట్ల ప్రజల సంతృప్తి స్థాయిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొట్టాం సర్పంచ్ బాలసన్యాసమ్మ, స్థానిక నాయకులు చంద్రరావు, రేవళ్ళపాలెం రామకృష్ణ, ఎం.పి.డి.ఓ శేషుబాబు, తహశీల్దార్ శ్రీనివాసరావు, పలువురు మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన కళావెంకటరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సీతానగరం: మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకటరావు జన్మదిన వేడుకలను బలిజిపేట మండల కేంద్రంలో టీడీపీ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.పార్వతీపురం నియోజకవర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు, టీడీపి మండల పార్టీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాలనాయుడు, టీడీపి నియోజకవర్గనేత వాడాడ రాము తదితరులు కేకును కోసి అందరికీ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బలిజిపేట మండల టీడీపీ నేతలు,అభిమానులు పాల్గొన్నారు. ...

అంటిపేట, బగ్గందొరవలసలో జగనన్న సురక్ష పథకం ప్రారంభం

విశాలాంధ్ర-సీతానగరం: జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు అన్నింటినీ అందించాలని డ్వామా పిడి కె. రామచంద్రరావు అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని జగనన్న సురక్ష పథకం అంటిపేట, బగ్గందొరవలస సచివాలయాల్లో ప్రారంభించారు. ప్రజలకు టోకెన్లు జారీ, ఇతర సౌకర్యాలను,జగనన్న సురక్ష పథకం ద్వారా అందుతున్న సేవలు గూర్చి మాట్లాడారు. జగనన్న సురక్ష పథకం ద్వారా సేవలను ప్రతి ఒక్కరికి అందించాలని, ప్రతి ఇంటికి వెళ్లి వారి అవసరాలను తెలుసుకోవాలన్నారు. అవసరమైన ధ్రువపత్రాలు లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఎవరికైనా పథకాలు అందకపోతే వారికి ధ్రువపత్రాలను జారీ చేసి, పథకాలను అందించాలని తెలిపారు. జగనన్న సురక్ష పథకం ద్వారా మంజూరుచేసిన ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగకుండా వారికి కావలసిన ధ్రువపత్రాలను ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నందుకు ప్రజలు ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రసాద్, తహశీల్దార్ ఎన్వీ రమణ, మండల ప్రజాప్రతినిదులు, సర్పంచులు, ఎంపీటీసీలు,అధికారులు,సచివాలయం ఉద్యోగులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - బెలగాం : సెల్ ఫోన్ చూడవద్దని తీసుకొని మందలించాడని మహిళ ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమరాడ మండలం కంబవలస గ్రామానికి చెందిన కొండగొర్రి లత వ్యవసాయ కూలి పని చేస్తూ జీవిస్తుంటాది. భర్త విడాకులు ఇచ్చాడు. శనివారం తల్లితండ్రులు కూలిపనికి వెళ్లిపోవడంతో ఇంటిలో ఆమె మరిది దుర్గారావు ఉన్నాడు. తన వద్ద ఒక సెల్ ఫోన్ ఉంది. ఎక్కువగా దానిలో సినిమాలు చూస్తూ ఉంటాది. దానికి ఆమె మరిది ఎప్పుడూ సెల్ ఫోన్ తీసుకుంటూ ఉంటాడు. శనివారం తన వద్ద ఉన్న సెల్ చూసుకుంటూ ఉండగా మరిది వచ్చి తన వద్దనున్న సెల్ ఫోన్ లాక్కోవడంతో ఇద్దరూ తగువు పడ్డారు. బండబూతులు తిట్టి మనసు బాదపెట్టేలాగా మాటలు ఆడడంతో మనస్థాపం చెంది ఇంటిలో ఉన్న గడ్డి మందు త్రాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న ఆమె తల్లి సమీపంలో ఉన్నవారిని పిలిచి కక్కించి 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకొని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

లోకం మాధవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-భోగాపురం : నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు లోకం మాధవి ఆధ్వర్యంలో మండలంలోని గుడివాడ పంచాయతీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గుడివాడ పంచాయతీకి చెందిన మహిళలు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల సంతోషిస్తూ ధన్యవాదములు తెలిపారు. అనంతరం లోకం మాధవి మాట్లాడుతూ గుడివాడ పంచాయతీ లో ఎంతో మంది ప్రజలు డయాబెటిస్,షుగర్, కాన్సర్ తో బాధపడుతున్నారన్నారు. ముఖ్యంగా కంటి చూపుతో బాధపడుతున్న వారు ఎంతో మంది ఉన్నారని, వారందరికీ మరోసారి కంటి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి వారికి తగిన చర్యలు తీసుకుంటామని గుడివాడ పంచాయతీ ప్రజలకు తెలియజేశారు. గ్రామ ప్రజలు చెబుతున్నట్టుగా గుడివాడ పంచాయతీ యొక్క పారిశుధ్యం ఎంతో దయనియస్థితిలో ఉందని అలాగే చెత్త ప్రతి వీధిలో పేరుకొని పోయి ఉందని, ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల ఆరోగ్యం మీద ప్రస్తుత ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని లోకం మాధవి మండిపడ్డారు. జనసేన ప్రభుత్వం వచ్చాక ప్రజల ఆరోగ్యమే ముఖ్య ధ్యేయంగా ముందుకు వెళతామని లోకం మాధవి తెలిపారు. గుడివాడ గ్రామానికి చెందిన పురుషులు మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భోగాపురం మండలం నాయకులు పల్లా రాంబాబు, గుడివాడ పంచాయితీ నాయకుడు దాలినాయుడు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

ఏసుప్రేమాలయంలో కొవ్వొత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :మణిపూర్ లో శాంతిభద్రతలు ఏర్పడాలని శనివారం పెట్టణంలోని ఏసుప్రేమాలయంలో క్రొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత బహుజన శ్రామిక యూనియన్ ప్రతినిధి చిట్టిబాబు మాట్లాడుతూ మణిపూర్ లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బాధితులకు పునరావాసం కల్పించాలని కోరారు. రాజ్యాంగంలో ఇవ్వబడిన హక్కులను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, బొంగభానుమూర్తి, పాస్టర్ అలజంగి రవికుమార్, జాకబ్, కే ఇజ్రాయిల్, విక్టర్ బాబు, కోరాడ నాగేశ్వరరావు, నిర్మలమ్మ, ఎస్.కె.చౌదరి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష వినతులు సకాలంలో పరిష్కరించాలి

విశాలాంధ్ర-కురుపాం: 'జగనన్న సురక్ష" అదికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో పనిచేసి విజయవంతం చేయాలని ,రాష్ట్రంలో కురుపాం మొదటి స్థానంలో ఉండాలని మాజీ ఉపముఖ్యమంత్రి ,ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ సూచించారు. శనివారం స్థానిక గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష ప్రారంభకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల వినతులను స్వీకరించీ సకాలంలో పరిష్కరించీ. సంతృప్తి పరచాలన్నారు. తొలిరోజైన జూలై 1న 1,308 సచివాలయాల పరిధిలో క్యాంపులు జరుగుతున్నాయని. వారం రోజుల ముందుగానే వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రతి ఇంటిని సందర్శించి దరఖాస్తులను స్వీకరించి టోకెన్లు జారీ చేస్తున్నారన్నారు.

ప్రజా ప్రయోజనాల రక్షణ కొరకే జగనన్న సురక్ష

ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య

విశాలాంధ్ర-గంట్యాడ : మండలంలో గల రామవరం గ్రామంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పీరు బండి హైమావతి నేతృత్వంలో గజపతినగరం నియోజకవర్గ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య శనివారము విలేకరుల సమావేశము నిర్వహించారు శాసనసభ్యులు ఇటీవల కాలంలో నూతనముగా ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమం విధి విధానాలు ప్రజలకువిద్యార్థులకు కలిగే ప్రయోజనాలు కూలం కుశంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన విద్యార్థులకు ట్యాబులు పుస్తకాలు పంపిణీ తదితర కార్యక్రమాలకు ఎన్నడూ లేని విధంగా బడ్జెట్ నుండి సుమారు 66 వేల కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని అన్నారు ఈ సురక్ష కార్యక్రమం విద్యార్థులకు ఎటువంటి శ్రమ మరియు శాఖా పరమైన అడ్డంకులు లేకుండా అర్హత ఉన్నచో అత్యంత సులువుగా వారికి కావలసిన ధ్రువ పత్రములను పొందవచ్చునని అన్నారు ఇందులో 11 రకాలైన ధ్రువ పత్రములు ఉన్నవి. రాష్ట్ర చరిత్రలో మునిపెన్నడూ లేని విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సౌలభ్యం కోసం ప్రజలకు విద్యార్థులకు పై కార్యక్రమము ద్వారా అమలు చేయుటవిశేషము. శాసనసభ నియోజకవర్గ ములో ఆయా మండలాలలో పై సురక్ష పథకం కింద ఇప్పటివరకు శనివార 3711 దృవపత్రములను జారీ చేసినట్లుగా శాసనసభ్యులు తెలియజేశారు కార్యక్రమంలో ఎంపీపీ పిరు బండి హైమావతి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పిరు బండి జైహింద్ కుమార్ జడ్పిటిసి వర్రీ నరసింహమూర్తి విజయనగరం ఆర్డీవో సూర్య కళ వైఎస్ఆర్సిపి నాయకులు రామ సూర్యం ప్రభృతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవల పత్రాలు అభ్యర్థులకు ఉచితంగా పంపిణీ

విశాలాంధ్ర-చీపురుపల్లి : శనివారం చీపురుపల్లి మండలం రామలింగాపురం గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపులో జిల్లా పరిషత్ చైర్మన్, విజయనగరం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ప్రజల అభ్యర్థించిన ప్రభుత్వ సేవలు యొక్క పత్రాలను అభ్యర్థులకు ఉచితంగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, జె సి ఎస్ కన్వీనర్ సువ్వాడ అప్పలనాయడు, బెల్లాన వంశీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. శనివారం మండలంలోని కొమటిపల్లి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నెలరోజుల పాటు చేపడుతున్న జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ధ్రువపత్రాలు అర్హత ఉన్న ప్రజలకు ఉచితంగా అందిం చడం జరుగుతుందని తెలియజేశారు.రాష్ట్రంలో అర్హులైన కుటుంబాలకు మేలు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.సచివాలయ పరిధిలో ప్రభుత్వం అందిస్తున్న ఆయా ధ్రువపత్రాలు కొరకు సచివా లయంలో 964 మంది లబ్దిదారులు అప్లై చేసుకోగా 908 మందికి మంజూరు అయ్యాయని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజల ఇంటికే ప్రభుత్వ సేవలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నని పేర్కొన్నారు.అనంతరం ఆయన చేతుల మీదుగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మంజూరైన ధ్రువపత్రాలను అర్హత ఉన్న పలువురు లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ,వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి,తహశీల్దార్ రాజేశ్వరరావు,ఈఓపిఆర్డి అల్లు భాస్కరరావు, జేసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్,డీసీఎంఎస్ డైరెక్టర్ గొట్టాపు సూర్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు వంగపండు శ్రీరాముల నాయుడు,వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షిత ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గజ పతి నగరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య కోరారు శనివారం మండలంలోని గంగ చొల్ల పెంట గ్రామంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక జడ్పిటిసి గార తవుడు వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ గ్రామ సర్పంచ్ బోని సంగమయ్య ఎంపీటీసీ కనకల పైడన్న తాసిల్దార్ మరదాన అరుణకుమారి ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ ఈవో పి ఆర్ డి జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి నివారణ పై అవగాహన



విశాలాంధ్ర-కొత్తవలస: ప్రభుత్వ ఆదేశాల మేరకు డెంగ్యూ వారోత్సవాలలో భాగంగా ఈనెల ఒకటి నుంచి 31 వరకు డెంగ్యూ వ్యాధి నివారణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బి శ్రీనివాస్ తెలిపారు. అందులో భాగంగా ఈరోజు కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రెల్లి సచివాలయం మరియు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ఇంటిలో ఉన్న ఫ్లవర్ వాజులు, ఫ్రిజ్లు, ఎయిర్ కూలర్స్ , కొబ్బరి బొండాలు, టైర్లు టీ కప్పులు , వంటి వాటిలో వర్షాకాలంలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. ప్రతి శుక్రవారం అందరూ విధిగా డ్రై డే పాటించాలని తెలిపారు . కార్యక్రమంలో హెచ్. ఎస్. సూర్యదేముడు, హెల్త్ అసిస్టెంట్ శేషు బాబు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకంతో రెవెన్యూ సమస్యలు పరిష్కారం



విశాలాంధ్ర-కొమరాడ : జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు మండలంలో రెవెన్యూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని కొమరాడ మండల తాసిల్దార్ సిహెచ్ రాధాకృష్ణ అన్నారు శనివారం నాగవల్లి ఆవల ఉన్న కెమిశీల పంచాయితీ లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మండలంలో రెవెన్యూ సంస్థలు పూర్తిస్థాయిలో ఈ నెలరోజుల పాటు రెవిన్యూ అధికారులు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ ఉన్న సమస్యలు వెంట పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోడూరు పాఠశాలకు వితరణ



విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: కోడూరు గ్రామంలో గల బిసి కోలని ప్రాథమిక పాఠశాలకు తెంటు సత్యం టీచర్ సతీమణి స్వర్గీయ భారతి జ్ఞాపకార్థం 5వేల విలువగల కంచాలు, వాటర్ బాటిల్స్, పాడ్స్,టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను బాడంగి ఎంపిపి భోగి గౌరి, ఎంపిపి ప్రతినిధి తెంటు మధు చేతుల మీదుగా వితరణ చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుత్తల మధు,సుధాకర్ నాయుడు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో సర్టిఫికేట్లు పంపిణీ

విశాలాంధ్ర-వంగర : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఓని మగ్గూరు, అరసాడ గ్రామ సచివాలయాల వద్ద మండల అధికారులు సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మగ్గూరు గ్రామ సచివాలయం వద్దను కొంతమందికి కేస్ట్, ఆధాయ దృవీకరణం పత్రాలను తహశీల్దార్ ఐజాక్,ఎంపిడివో కార్యాలయ సూపరింటెండెంట్ త్రినాథరావు, ఏపీఎం ఎం.చక్రపాణి, మండల వ్యవసాయాదికారి జి సర్పంచు రమేశ్ తదితరులు ఈ సర్టిఫికేట్లను ఉచితంగా అందజేశారు. అంతేకాక అరసాడ గ్రామ సచివాలయం వద్ద ను జరిపిన జగనన్న సురక్ష కార్యక్రమం లో జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శన రావు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

సురక్ష శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర - జామి: మండలంలోని విజినిగిరి సచివాలయం పరిదిలో జరుగుతున్న జగనన్న సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శనివారం సందర్శించారు. శిబిరంలో నమోదైన లబ్దిదారుల సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు లబ్ధిదా రులకు మంజూరౌన దృవపత్రాలను అందజేసారు. లబ్దిదారులతో నేరుగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై వారి సంతృప్తి స్థాయిని తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో ఎం.సతీష్, డిటి పి. సునీత, ఎంపిడివో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శివ ప్రసాద్, గ్రామ సర్పంచ్ కిలారి సూర్యారావు, పంచాయతీ కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్ మొండి వైఖరి విడనాడాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక డిపో మేనేజర్ కార్మికులపై చేస్తున్న కక్ష సాధింపు చర్యలు, మొండి వైఖరి విడనాడాలని డిపో కార్మికులు శనివారం గేటు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ఉన్న అర్హత ప్రకారం పట్ల సంస్థ ఉద్యోగాలను ఇచ్చిందని సంస్థ నిబంధనలకు లోబడి నాటి నుంచి నేటి వరకు విధులు నిర్వహణ చేసుకోవడం జరుగుతుం దన్నారు.కానీ ప్రస్తుత డిపో మేనేజర్ డ్రైవర్ల పైన ప్రత్యేక కక్ష సాధింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇందులో భాగంగా పదవీ విరమణకు దగ్గరలో ఉన్న డ్రైవర్లకు టిమ్ములు ఇచ్చి సర్వీసు చేయమని బలవంతం చేస్తున్నారని,టిమ్ములపై అవగాహన లేని కారణంగా డ్రైవర్లు ఎలా విధులు నిర్వహిస్తారని కావాలనే బలవంతంగా టిమ్ములను ఇచ్చి డ్రైవర్ కండక్టర్ ఉద్యోగాలను ఒకే వ్యక్తికి చేయమనడం ఎంతవరకు సమంజసమని ఆరోపించారు. గతంలో ఈ విషయంపై యూనియన్ సమక్షంలో సంప్రదింపులు జరిగాయని పదవి విరమణ దగ్గరలో ఉన్న డ్రైవర్లను కండక్టర్ సర్వీసులకు మాత్రమే వాడాలని నిర్ణయించడం జరిగిందని టిమ్ములపై అవగాహన లేని డ్రైవర్లకు టిమ్ములు ఇచ్చి ఉద్యోగం చేయమనడం చట్ట విరుద్ధమని ఈ విషయాన్ని ఖండిస్తూ పలువురు డ్రైవర్లు నిరసన తెలియజేసి విధులకు హాజరు కాలేమని తెలియజేయడం జరిగిందని, దీంతో జూన్ 30న జులై ఒకటో తేదీన పలువురు డ్రైవర్లను డిపో మేనేజర్ విధులకు రానివ్వకుండా ఆపడం జరిగిందన్నారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ మొండి వైఖరి విడనాడి నిలుపుదల చేసిన డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలని లేనియడల సంస్థకు వాటిల్లే నష్టానికి మీరే బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

లోహరజోల గ్రామంలో టిడిపి కొత్త మ్యానిఫెస్టోపై అవగాహన

విశాలాంధ్ర -భామిని: మండలంలోని లోహరజోల గ్రామంలో టీడీపీ భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంను శనివారం టీడీపి నాయకురాలు పడాల భూదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయడం మనందరి ప్రధాన బాధ్యతన్నారు. టీడీపి కొత్త మ్యానిపెస్టో ద్వారా అందరికీ ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. పాలకొండ నియోజక వర్గంలో టీడీపీ బలోపేతం చేయడానికి తనవంతు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

పంటలకు ప్రాణం పోసిన వర్షం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి వేరుశనగ మొక్కజొన్న పంటలకు ప్రాణం పోసినట్లయిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మొలకెత్తిన పంట వాడి పోయే దశకు చేరిపోయింది. అయితే శనివారం కురిసిన వర్షం పంటలకు ఊపిరిపోసినట్లు అయింది. అలాగే వరి విత్తనాలు నాటేందుకు రైతులు వేయికళ్లతో ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఈ వర్షం ఎంతో ఉపయోగపడుతుంది. వాతావరణం చల్లబడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

పిఎంపిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: గ్రామ, పట్టణ పరిధిలో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న పీఎంపీల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా శనివారం ఆయన కార్యాలయంలో ది ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 60 వసంతాల సందర్భంగా ప్రచురించిన సావనీర్ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పట్టణ ప్రాంతాలలో రోగులకు ప్రాథమిక చికిత్స అందిస్తున్న పిఎంపీల సేవలు ఘననీయమైనవని గతంలో వారిని ప్రభుత్వ సిబ్బంది గా గుర్తించేందుకు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రయత్నించారని ఆయన అకాల మరణంతో వీరి సమస్యకు పరిష్కారం దూరమైందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలలో పీఎంపీల హామీ కూడా ఉన్నదని ఆ హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. పిఎంపి సభ్యులు ఎమ్మెల్యేకు సన్మానించారు. అనంతరం జిల్లా వైద్యాధికారులను, పట్టణంలో ఉన్న పలువురు వైద్యులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లను డాక్టర్స్ డే సందర్భంగా పి.ఎం.పి సభ్యులు దుస్సాలువాలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సింహాచలం, ఉపాధ్యక్షులు వానపల్లి శంకరరావు కార్యదర్శి నడిమింటి గోపాల నాయుడు సంయుక్త కార్యదర్శి బొంతల కోటి వెంకటరమణ కోశాధికారి తులసీదాస్, డొల్లు.గౌరి నాయుడు,బూరి జనార్ధన్, పలువురు పిఎంపి సభ్యులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యంపై చర్యలు తప్పనిసరి

న్యాయమూర్తి సబ్బవరపు వాణి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నిర్దేశించిన ఫీజుల కంటే అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలపై చర్యలు తప్పవని శృంగవరపుకోట మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి సబ్బవరపు వాణి హెచ్చరించారు. శనివారం ప్రీ లిటిగేషన్ కేసుకు సంబంధించి ప్రైవేటు స్కూల్లో యాజమాన్యం మొదట నిర్దేశించిన ఫీజు కంటే అధిక ఫీజులను వసూలు చేస్తూ తనకు ఇబ్బంది కలిగించిన ఒక ప్రైవేటు యాజమాన్య పాఠశాలపై శృంగవరపుకోట పట్టణానికి చెందిన పి.రమణబాబు అనే వ్యక్తి స్థానిక మండల న్యాయ సేవా కమిటీకి దరఖాస్తును ఇచ్చి తగిన న్యాయం చేయమని కోరారు. దీనిని అనుసరించి ప్రైవేటు పాఠశాల యాజమాన్యానికి నోటీసు ద్వారా పిలిపించి సమస్యని అడిగి తెలుసుకుని రాజీ పరిష్కారం ఇరువురి మధ్య చేయడం జరిగింది. అధిక ఫీజులు వసూలు చేసిన పాఠశాల యాజమాన్యం నుండి మొత్తము తిరిగి ఫిర్యాదుదారుడు పి.రమణబాబుకు ఇప్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి, మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ కుమారి సబ్బవరపు వాణి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా సంవత్సరం మొదలు కావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం పట్ల అప్రమత్తంగా ఉండి తగు నిబంధనల ప్రకారమే ఫీజు చెల్లిస్తూ ఎటువంటి సమస్యకు గురికాకుండా చూసుకోవాలన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు అందజేత

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 2022-23విద్యా సంవత్సరంలో ఉన్నత మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఐదువేలరూపాయలను అయ్యగారి ఆనంద్ (అసోసియేట్ ప్రొఫెసర్, విశాఖపట్నం) అందజేసారు.ఆనంద్ తండ్రి అయ్యగారి నరసింహం (ప్రముఖ క్రిమినల్ లాయర్) జయంతి జూలై 1న పురస్కరించుకుని నగదును బహుకరించారు.చొక్కాపు.భవానికి (555 మార్కులు) రెండువేల రూపాయలు, ముప్పినేని.పద్మినికి(553 మార్కులు) వేయి రూపాయలు, కె.రాజేశ్వరికి (553 మార్కులు) వేయిరూపాయలు,మడే మోహన్ కు (525మార్కులు) వేయి రూపాయలను అందజేసారు. ప్రతిఏడాది ఇదేవిధంగా అతడుతండ్రి చదువుకున్న పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తోన్న అయ్యగారి. ఆనంద్ కు హెచ్ఎం.ఇళ్లా ప్రసన్నలక్ష్మి ,ఉపాధ్యాయులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉపాధి హామీ వేతనదారులను పరామర్శించిన కరణం శివరామకృష్ణ

విశాలాంధ్ర-బొండపల్లి: మండలంలోని కనిమెరిక రైంద్రం దేవుపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా వేతన దారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు పనులకు వెళ్తున్న వారికి మెడికల్ కిట్లు టెంట్లు కల్పించకపోవడం శోచనీయం అన్నారు బిల్లులు కూడా సకాలంలో చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు వారికి ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కోసం మజ్జిగ శీతల పానీయాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా చంద్రబాబు రూపొందించిన భవిష్యత్తు గ్యారెంటీ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో బండపల్లి మండల నాయకులు ఇల్లాపు కృష్ణ మరియు లంక సత్యనారాయణ లంక చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిబాటలో సెంచూరియన్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వ విద్యాలయాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నామని నూతన ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు చెప్పారు. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడారు. ఇతర విశ్వ విద్యాలయాలకు తీసిపోని రీతిలో సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తొన్నామన్నారు. సంప్రదాయ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా ఇక్కడ బోధన ఉంటుందన్నారు. మరోపక్క విద్యార్థులకు అర్ధమయ్యేరీతిలో ప్రయోగశాలల్లో బోధన చేపడుతున్నామన్నారు. నూతన విద్యా విధానానికి తగ్గట్టుగా కోర్సులు నిర్వహిస్తొన్నామన్నారు. మరోపక్క విశ్వవిద్యాలయంలోనే ఇ-వాహనాలు, డ్రోన్లు, వ్యవసాయ గోపురాలు, రాకెట్ విడి పరికరాలు వంటివి తయారు చేయడం ద్వారా విశ్వవిద్యాలయం మరో అడుగు ముందుకు వేశామన్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్కాలర్లు ఆయన్ని పెద్ద ఎత్తున సత్కరించారు. వారిలో ఆయన దగ్గర తొలి స్కాలర్ ఎయు ప్రొఫెసర్ పి.వి. శ్రీదేవి, సెంచూరియన్ డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, డీన్లు ప్రొఫెసర్ కెవిజి కృష్ణమూర్తి, ప్రొఫెసర్ మురళీ, ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్ ఆచార్యులు, డాక్టర్ సన్నీడియోల్, మహారాజా ఇంజనీరింగ్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వైఎంసి శేఖర్, ప్రొఫెసర్ ఎస్.ఎం.వలీ, ప్రొఫెసర్ ఎస్.ఆదినారాయణ, ప్రొఫెసర్ ఎం.సునీల్ ప్రకాష్, ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం, ఎపి నిరుద్యోగ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్, పవన్ తదితరులు సత్కరించారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే



విశాలాంధ్ర-వేపాడ : జగనన్న సురక్షతో ప్రజల సమస్యలన్నీ సంపూర్ణంగా పరిష్కరించడం జరుగుతుందని ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పాటూరు, బొద్దాం గ్రామాలలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గడచిన నాలుగేళ్లలో 98శాతం హామీలన్నీ నెరవేర్చగా ఇంకా మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం ఒక యజ్ఞంలా ప్రజల ముంగిటకు తీసుకుపోవడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల ముంగిటకే అధికారులను పంపి పరిష్కరించడం సీఎం జగనన్నకే దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు లబ్ధిదారులకు పరిష్కరించిన సమస్యల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేసారు. కాగా అంతకు ముందు ఎమ్మెల్సీ